RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 15 | పేజీలు : 4 | ఆదివారం 19 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

- ఎన్‌సీపీఐకి ఆహ్వానంపై అభ్యంతరం
- స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్
- వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే
- రెబల్ ఎంపీల పార్టీపై వివాదం
- ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీఐ



### 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు

# అభినందనలు

నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

విజేతలపై అభినందనల వర్షం

తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి

కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య

తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష

**అమరావతి**

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. “కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి” అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు ‘పుష్ప 2’, ‘కల్కి 2898 ఏడీ’, ‘లక్కీ భాస్కర్’ వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

## ట్రూకాలర్ లేబుల్స్‌పై ట్రాయ్ అభ్యంతరం.. ఆ ట్యాగ్స్ తొలగించాలని సూచన




### తిరుమలలో గదుల కేటాయింపు

## ఇక సులభతరం.. టీటీడీ కొత్త విధానం

తిరుమలలో వసతి గదుల కోసం టీటీడీ కొత్త విధానం

సీఆర్వోలో రిజిస్ట్రేషన్, ఉప విచారణ కార్యాలయాల్లో కేటాయింపు

డిస్ప్లే బోర్డులు, ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు సమాచారం

గదుల కేటాయింపు, ఖాళీ చేయడంపై కఠిన నిబంధనలు

ఆన్‌లైన్‌లోనే రుసుము చెల్లింపు తప్పనిసరి



శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులు వసతి గదుల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానమ్స్) స్వస్తి పలికింది. గదుల కోసం కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్వో) వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, సులభతరమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ఉప విచారణ కార్యాలయాల ద్వారా భక్తులకు వేగంగా గదులను కేటాయిస్తూ వారి సమయాన్ని, శ్రమను ఆదా చేస్తోంది.



## మేకెదాటుపై పార్లమెంటులో చర్చకు డీఎంకే పట్టు

- ఉభయసభల్లో వాయిదా తీర్మానం
- లోక్‌సభ, రాజ్యసభల్లో వాయిదా తీర్మాన నోటీసులు అందజేత
- ఈ ప్రాజెక్టు వల్ల తమిళనాడు రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన
- జులై 20 నుంచి మొదలయ్యే సమావేశాల్లో చర్చ చేపట్టాలని పట్టు
- రాష్ట్ర వివాదాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు డీఎంకే వ్యూహం

### గాంధీభవన్‌కు

# రావొద్దు



నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు

ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన

గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక

ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్య దర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు.

### రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్...

## కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్

భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ

రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ

టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్



### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కలకలం..

# విమానాలపై లేజర్ దాడులు!

దేశంలోనే అత్యధికంగా లేజర్ బీమ్ ప్రమాదాలు ఎదుర్కొంటున్న శంషాబాద్ విమానాశ్రయం

గడిచిన రెండేళ్లలో హైదరాబాద్‌లో 100కు పైగా లేజర్ కేసుల నమోదు

ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వచ్చిన లూఫ్తాన్సా విమానంపై ఇటీవల లేజర్ దాడి

విమానాశ్రయం చుట్టుపక్కల ఉన్న ఫాంహౌస్‌లు, వెడ్డింగ్ హాళ్లే కారణమని గుర్తింపు



హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పరిసరాల్లో విమానాల భద్రతకు సరికొత్త ముప్పు పొంచి ఉంది. విమానాలు టేకాఫ్ అవుతున్నప్పుడు లేదా ల్యాండింగ్ కోసం వస్తున్నప్పుడు వాటిపైకి శక్తివంతమైన లేజర్ కిరణాలను ప్రయోగించే ఘటనలు నగరంలో ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. గడిచిన రెండేళ్లలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఇలాంటివి 100కు పైగా కేసులు నమోదు కావడం ఏవియేషన్ రంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది.

ఆదివారం 19 జూలై 2026

సీమ వార్త
# సాయంకాలం
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## గవి మఠం పీఠాధిపతి అంత్యక్రియల్లో... మంత్రి పయ్యావుల



**ఉరవకొండ జూలై 19 సీమ వార్త సాయంత్రం.**
ఉరవకొండ పట్టణంలోని గవిమఠం వద్ద శివైక్యం పొందిన ఉరవకొండ గవిమఠం సంస్థానం 8వ పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్న బసవ రాజేంద్ర మహాస్వామి పార్థివదేహాన్ని సందర్శించి మంత్రి పయ్యావుల కేశవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# చదువు పూర్తయితే... చదివిన చోటే ఉపాధి..!!

.....పరిశ్రమల రాకతో స్థానికంగానే ఉద్యోగాలు.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

......సీఎం చంద్రబాబు కృషితో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు... విద్య పూర్తికాగానే నివాసమున్నచోటే ఉపాధి.

.....పరిశ్రమల రాకతో నిరుద్యోగ యువత వలసలకు బ్రేక్... నీరా యూనిట్ల ఏర్పాటుతో వ్యాపారులుగా గీత కార్మికులు.

....ఈడిగల ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం......పురం నందమూరి అడ్డా....విద్యతోనే అందలం : మంత్రి సవిత.

.....పురంలో.....ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ



**హిందూపురం జూలై 19 సీమ వార్త సాయంత్రం.**
ఉన్నత విద్య పూర్తి కాగానే స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ బిడ్డలు ఉన్నత స్థానాల్లో ఉండాలన్న సంకల్పంతో సివిల్ సర్వీసెస్, డిఎస్సీ వంటి పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈడిగలు, గౌడలను అన్నిరంగాల్లో రాణించేలా సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు - మిగతా3లో



## ఓటు నమోదుకు... ఆఖరి 5 రోజులే గడువు..!!

.....ఎన్యుమరేషన్ ఫామ్‌లు బిఎల్‌ఓలకు అందజేసేలా చూడండి

.....పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

....కొత్త ఓటర్లను కూడా నమోదు చేసుకునేలా చూడాలని సూచన



**రామగిరి జులై 19 సీమ వార్త సాయంత్రం.**
ఎస్ఐఆర్ కు మరో 5రోజులు మాత్రమే గడువు ఉందని.. ఇంకా ఎన్యుమరేషన్ ఫామ్ లు బిఎల్ఓ లకు అందజేయకపోతే.. పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎస్ఐఆర్ పై సమీక్ష చేశారు. పార్టీ శ్రేణులతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫామ్ లు ఎవరెవరు అందజేయలేదన్నది బిఎల్ఏలు ఇంటింటా పెళ్లి మరోసారి పరిశీలించాలన్నారు. మ్యాపింగ్ కాని ఓట్లు, చనిపోయిన ఓట్లు, డబల్ ఓట్లు, డూప్లికేట్ మరియు షిఫ్టింగ్ ఓట్ల వివరాలు పోలింగ్ బూత్ ల వారిగా బిఎల్ఏ లకు అందజేశామన్నారు. వాటిని పరిశీలించి ఇంకా మిగిలి ఉన్న వారితో ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇప్పించేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా 17 సంవత్సరాలు పూర్తి చేసుకొని.. 18సంవత్సరాల వయసు ఉన్న వారిని కొత్త ఓటర్లుగా చేర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. బిఎల్ఏ లు ఈ 5రోజులపాటు అప్రమత్తంగా ఉంటూ మరోసారి డోర్ టు డోర్ వెళ్లాలని సూచించారు. క్లస్టర్, యూనిట్, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు దీనిని పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# బుల్లెట్ రైలుకు "సింధూర" తిలకం..!!

.....బుల్లెట్ రైలు రాక పుట్టపర్తికి మహర్దశ

పుట్టపర్తి ప్రపంచ పర్యాటక రంగంలోనే కాకుండా యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్ట్, ఆమడ గూరు కు అతిపెద్ద రిలయన్స్ సోలార్ భారీ ప్లాంట్,

.....బుక్కపట్నం చెరువు లో బోటింగ్ సత్యసాయి సాగరమాల పర్యాటక రంగం వైపు అభివృద్ధికి చర్యలు

....చంద్రబాబు ప్రత్యేక చొరవతో పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు నడిపేలా ఎంతో మంచి నిర్ణయం.

విదేశీ భక్తులకు భక్తులతో పాటు ధర్మవరం, పట్టు వ్యాపారానికి మహర్దశ.

పుట్టపర్తి మీదుగా బెంగళూరుకు బుల్లెట్ రైలు రాక సత్యసాయి జిల్లా రూపురేఖలు మారడం ఖాయం.

.....ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

.....పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి జూలై 19 సీమ వార్త సాయంత్రం.**
హైదరాబాదు నుంచి బెంగళూరుకు హై స్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేసి ధర్మవరం పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు నడిపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి మహర్దశ రానుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్ ఏర్పాటు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు ధర్మవరం పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు ప్రయాణం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయనీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రైల్వే శాఖ వీటిపై దృష్టి సాధించడం ఎంతో సముచితమైన నిర్ణయం అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుల్లెట్ రైలు రాక వల్ల ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు రాక పెరగడమే కాకుండా సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో ఏర్పాటు కానున్న ఇతర విమానాల తయారీ ప్రాజెక్టు తోపాటు మరెన్నో అంతర్జాతీయ సంస్థలు సత్యసాయి జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనివల్ల సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, పెనుగొండ, హిందూపురం, ధర్మవరం, కదిరి ,మడకశిర, రాప్తాడు నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల ప్రయాణ సౌకర్యం తోపాటు అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్ మధ్యలో ఉన్న ఏపీ రాష్ట్రంలోని కర్నూలు అనంతపురం సత్యసాయి జిల్లాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ బుల్లెట్ రైలు ఏర్పాటు వల్ల ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తి,పట్టుచీరలకు ఎంతో ప్రసిద్ధిగాంచిన ధర్మవరం - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం
ఆదివారం
19 జూలై 2026

# రాయలసీమ సాగునీటి హక్కుల కోసం
# వైసీపీ క్షేత్రస్థాయి పరిశీలన




హంద్రీనీవా కాలువను సందర్శించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి

**తాడిపత్రి జులై 19 సీమ వార్త సాయంత్రం :** రాయలసీమ ప్రాంతానికి సాగునీటి హక్కుల సాధన కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్న పార్టీ నిర్ణయం మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లోని కూడేరు మండలం చోళసముద్రం సమీపంలోని హంద్రీనీవా కాలువను వైసీపీ నేతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి పాల్గొని కాలువ పరిస్థితి, నీటి ప్రవాహం, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రైతుల జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి అని, ప్రాంతానికి రావాల్సిన నీటి వాటా కోసం వైసీపీ ఎప్పుడూ పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారినా రైతులకు నీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను పరిశీలించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించిన వైకాపా నాయకులు



**మడకశిర జూలై 19 సీమ వార్త సాయంత్రం** రాయలసీమ సాగునీటి హక్కుల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్న మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం మేరకు మూడుజిల్లాల ఇంచార్జ్ పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నాయకత్వం మేరకు ఆదివారం అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోళసముద్రం సమీపంలో ఉన్న హంద్రీనీవా 2వ దశ కాలువ పనులను పరిశీలించిన వైఎస్ ఆర్ సి పి నాయకులు జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డిగారు, ఎస్ వి మోహన్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్ , మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, చిత్తూరు పార్లమెంటు ఇంచార్జ్ చవ్వా రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ , ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఉరవకొండ నియోజకవర్గం పరిశీలకులు వై సి గోవర్ధన్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ గిరిజమ్మ,మాజీ అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ పంచాయతీ రాజ్ రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్ర రెడ్డి,వారితో పాటు మాజీ వర్క్ బోర్డ్ చైర్మన్ నదీం మహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ,పట్టణ కన్వీనర్ ఓంకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పోలేరమ్మ జాతరలో ...సూర్యనారాయణ రెడ్డి..




**బద్వేల్ జూలై 19 సీమ వార్త. సాయంత్రం.** బద్వేలు నియోజకవర్గం బద్వేలు పట్టణంలోని 12 వార్డు శివనగర్ పోలేరమ్మ జాతర మహోత్సవం లో బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, ఉమ్మడి కడప డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులను, స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బద్వేలు లో ....ఆర్యవైశ్య మహాసభ తొలి మీటింగ్.



**బద్వేల్ జూలై 19 సీమ వార్త సాయంత్రం.** కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి సమావేశం ఆదివారం పట్టణంలోని స్థానిక ఎన్జీవోహోశీ లో నిర్వహించడం జరిగింది. నూతనంగా పదవులు ప్రకటించిన వారికి నియామక పత్రాలను అందజేస్తూ త్వరలో జరగబోవు ప్రమాణస్వీకారం మహోత్సవం గురించి జిల్లా కమిటీ సమావేశం కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలోని ఆర్యవైశ్యలు మరియు పలువురు పాల్గొన్నారు.

## పోలేరమ్మ దేవరలో పోటెత్తిన జనం.

పాల్గొన్న వైఎస్సీపీ నాయకులు కార్యకర్తలు..




**కాశినాయన జూలై 19 సీమ వార్త. సాయంత్రం.** బద్వేలు నియోజకవర్గం, అవధూత శ్రీ కాశినాయన మండలం, సావిశెట్టిపల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించిన పోలేరమ్మ దేవర కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# చదువు పూర్తయితే... చదివిన చోటే ఉపాధి..!!





-మొదటిపేజీ తరువాయి

స్థాపించనున్నారని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఆదివారం ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. గీత కార్మికుల సంక్షేమానికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు ప్రాధాన్యమిస్తూ వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజులో 50 శాతం మేర రాయితీ ఇచ్చారన్నారు. 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ అందజేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనన్నారు. గీత కార్మికులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు.

**నివాసం ఉన్న చోటే ఉద్యోగాలు**

బీసీ బిడ్డలకు ఉన్నత విద్య అందించడంతో పాటు ఉన్నత స్థానాల్లో కూడా నిలవాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, గ్రూప్ 2 సహా ఇతర పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదివి పొట్టచేత పట్టుకుని నిరుద్యోగులు ఉద్యోగాలకు వలసలు వెళ్లే బాధలు తప్పేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. విద్యాభ్యాసం పూర్తి కాగానే, స్థానికంగా ఉద్యోగాలు లభించేటట్లు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు.

**హిందూపురం నందమూరి అడ్డా...**

హిందూపురం నియోజక వర్గం నందమూరి వంశీయులకు అడ్డాగా మారిందని మంత్రి సవిత అన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్... నేడు లెజండరీ నటుడు నందమూరి బాలకృష్ణకు హిందూపురం ఆదరిస్తూ వస్తోందన్నారు. హిందూపురం అభివృద్ధి ఎమ్మెల్యే బాలకృష్ణ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలో పరిశ్రమల స్థాపనతో పాటు మౌలిక సదుపాయలను కూడా పెద్ద ఎత్తున కల్పిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**

టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఈడిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇంటర్ లో 80 శాతం మార్కులుపై పైబడిన సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.10 వేలు, 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.8 వేల చొప్పున అందజేశారు. ఇంటర్ లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను మంత్రి సవిత అందజేశారు. టెన్త్ లో 80 శాతం మార్కులు సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.15 వేల చొప్పున అందజేశారు. 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.3 వేల చొప్పున అందజేశారు. ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఈడిగ సామాజిక సంక్షేమ సంఘ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. విద్యార్థులు విద్య పట్ల పూర్తి స్థాయి దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తూ అనుకున్న లక్ష్యాలకు చేరాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్ హరికృష్ణ, గోపాల్, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య గౌడ్, అధిక సంఖ్యలో ఈడీగ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

## బుల్లెట్ రైలు కు " సింధూర" తిలకం..!!

-మొదటిపేజీ తరువాయి

,సమీపంలో ఉన్న అంతర్జాతీయ పేరుగాంచిన కియా కార్ల ఫ్యాక్టరీ తో పాటు శ్రీకృష్ణదేవరాయల రెండవ రాజధాని అయిన పెనుగొండ, పర్యాటక ప్రాంతమైన హిందూపురం నియోజకవర్గం లోని లేపాక్షి, గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన తిమ్మమ్మ మర్రిమాను, కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కటారుపల్లి యోగివేమన వంటి ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఈ బుల్లెట్ రైలు నడిపేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడం ఎంతో సముచిత నిర్ణయం అన్నారు. అందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,రైల్వే శాఖ మంత్రి కి , ఆ శాఖ రైల్వే అధికారులకు ,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధికి ఆకర్షనై... సవితమ్మ చెంతకు "పంకా" ఫ్యామిలీలు..!!

**...కూటమి ప్రభుత్వ అభివృద్ధికి ఆకర్షితులై....టీడీపీలో చేరిన 35 వైసీపీ కుటుంబాలు.**

**పెనుగొండ మండలం మునిమడుగు నుంచి వలసలకు అధికారం.**




**పెనుకొండ జులై 19 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ మండలం మునిమడుగు గ్రామానికి చెందిన 35 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవితమ్మ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సవితమ్మ సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, అభివృద్ధి, సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

ఆదివారం
19 జూలై 2026

# జన విజ్ఞాన వేదిక మడకశిర శాఖ ఆధ్వర్యంలో ఫిట్స్ (మూర్ఛ/వాయి) వైద్య శిబిరం విజయవంతం

**మడకశిర, జూలై 19 సీమ వార్త సాయంత్రం** జన విజ్ఞాన వేదిక మడకశిర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు వేణుగోపాల స్వామి దేవాలయం, మడకశిర ప్రాంగణంలో ఫిట్స్ (మూర్ఛ/వాయి) వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. అని జన విజ్ఞాన వేదిక సభ్యులు వి.జి. శ్రీనివాసులు , డి. నరసింహప్ప , డి. మారుతి ప్రసాద్ , ఆర్. రమేష్ , ఎం. నాగరాజు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీ హర్షవర్ధన్ ఉచితంగా వైద్య సేవలు అందించి, రోగులను పరీక్షించి తగిన వైద్య సలహాలు, చికిత్స సూచనలు అందించారన్నారు .ఈ వైద్య శిబిరంలో మొత్తం 23 మంది ఫిట్స్ (మూర్ఛ/వాయి) వ్యాధిగ్రస్తులు ఉచిత వైద్య సేవలను పొందారు. ఎంతో విలువైన మందులను నెలకు కేవలం 150 రూపాయల కే అందిస్తున్నామని క్రమం తప్పకుండా వాడుకోవడం వలన మూర్ఛ వ్యాధిని శాశ్వతంగా నివారించవచ్చు అని తెలిపారు. సెప్టెంబర్ నెల మూడో ఆదివారం మరలా వైద్య శిబిరం జరుగుతుందని మరింత మంది రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన వైద్యులు, సభ్యులు, మీడియా వారికి మరియు సేవలను వినియోగించుకున్న ప్రజలకు జన విజ్ఞాన వేదిక మడకశిర శాఖ కృతజ్ఞతలు తెలిపింది.




# జగన్ 2.0 సూపర్ యాప్‌ను ఆవిష్కరించిన సమన్వయకర్త ఈరలక్కప్ప






మడకశిర జులై 19 సీమ వార్త సాయంత్రం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జగన్ 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించిన సమన్వయకర్త వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరణలో భాగంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నష్టపోయిన వైసీపీ కార్యకర్తలను ఆదుకోవ డానికి నాయకులను రక్షించడానికి యాప్ ఉపయోగపడు తుందని మరియు కార్యకర్తలు నాయకులు అందరూ డౌ న్లోడ్ చేసుకోవాల్సిందిగా సమన్వయకర్త ఈరలక్కప్ప సూ చించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు డు రాములు, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠా పురం తిప్పేస్వామి, రాష్ట్ర మున్సిపల్ కార్యదర్శి అన్సర్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్,జిల్లా పంచాయితీ కార్యదర్శి చిరంజీవి, జిల్లా యువజన విభాగ కార్యదర్శి లక్ష్మీనారా యణ, తాలూకా యువజన విభాగా అధ్యక్షులు శేషాద్రి, తాలూకా ఆర్టిఐ అధ్యక్షులు సుధాకర్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు ఎస్.బాబు, పట్టణ వికలాంగుల అధ్యక్షుడు జాబీఉల్లా,పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు హరి, మాజీ కౌన్సిలర్ సిద్ధప్ప, పట్టణ మైనార్టీ నాయకులు నవీద్, పట్టణ నాయకులు రాణా ప్రతాపరెడ్డి, పంచాయతీ అధ్యక్షులు కిషోర్ బాబు, సందర్భంగా పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి, అరె సముద్రం ఈశ్వర్, చత్రం పంచాయతీ ప్రసన్న కదిరి నరసింహ, గౌడనహళ్లి అంజి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని హాజరవ్వడం జరిగింది.

# రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం






**నంబులపూలకుంట: జూలై 19 (సీమవార్త సాయంత్రం):** ఎన్‌పీ కుంట మండలంలో దశాబ్దాలుగా సాగులో ఉన్న అర్హులైన రైతులకు వెంటనే భూ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు రక్షణ సమితి అధ్యక్షుడు యాదల్ల రాజేష్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు రక్షణ యాత్ర ఐదవ రోజుకు చేరుకుంది. రైతుల భూ హక్కుల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ యాత్రకు గ్రామాల వారీగా రైతులు, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.యాత్ర ఐదవ రోజు సందర్భంగా తూర్పు నడిమిపల్లి, మర్రికొమ్మదిన్నె గ్రామ పంచాయతీల పరిధిలో ప్రచార రథంతో విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో రైతులను, గ్రామ పెద్దలను, మహిళలను, యువకులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ, తాము దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు ఇప్పటికీ పట్టాలు మంజూరు చేయకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. భూ పట్టాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని, బ్యాంకు రుణాలు పొందడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నోసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని, వెంటనే అర్హులైన రైతులను గుర్తించి భూ పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి అధ్యక్షుడు యాదల్ల రాజేష్ మాట్లాడుతూ, రైతుల హక్కులను కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని అన్నారు. దశాబ్దాలుగా సాగులో ఉన్న భూములను సాగు చేస్తున్న అర్హులైన రైతులకు వెంటనే భూ పట్టాలు అందజేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమ్మతి లేకుండా ఎలాంటి భూసేకరణ చర్యలు చేపట్టరాదని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి నాయకులు బాబా, ప్రభాకర్, నరసింహులు, ప్రసాద్, పలువురు రైతులు, గ్రామ పెద్దలు, యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మ గౌరవాన్ని కించపరిచిన గుంటూరు జిల్లా టీడీపీ నాయకుడు మల్లెల మూర్తిని కఠినంగా శిక్షించాలి



**మడకశిర జూలై 19 సీమ వార్త సాయంత్రం** మహిళ ఆత్మ గౌరవాన్ని కించపరచిన గుంటూరు జిల్లా టిడిపి నాయకుడు మల్లెల మూర్తిని కఠినంగా శిక్షించాలని పట్టణ మహిళ అధ్యక్షురాలు అంజలి డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీఖున గుంటూరు జిల్లాలో కృష్ణ బాబు కాలనీ లో వాటర్ కనెక్షన్ కోసం మల్లెల మూర్తి అనే వ్యక్తి పదివేల రూపాయలు డిమాండ్ చేసినందున ఒక మహిళ వ్యతిరేకించిందని ఆమెను వివస్త్రను చేసి అవమానించిన టిడిపి నేత మల్లెల మూర్తి మహిళ సభ్య సమాజం తల దించుకునేలా కూటమి ప్రభుత్వ నాయకుడు చేసిన దౌర్జన్యం పూర్తిగా ఖండిస్తున్నాం అన్నారు . హిజ్రాలను ఉపయోగించి ఒక మహిళపై దాడి చేయించిన మల్లెల మూర్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి అన్నారు. పోలీసులు వెంటనే మల్లెల మూర్తిని అరెస్ట్ చేసి కఠినమైన శిక్షలు విధించాలని వైఎస్ఆర్సిపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## జగనన్న 2.0 సూపర్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన కాంతరాజు కార్యక్రమం



**మడకశిర జూలై 19 సీమ వార్త సాయంత్రం** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా రూపొందించిన జగన్2.0 సూపర్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బెంగళూరులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, గ్రేటర్ రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన టాస్క్ ఫోర్స్ కమిటీ సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో, బెంగళూరులోని ఆర్. మంజునాథ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు చాప్టర్ వింగ్ అధ్యక్షులు విజయరాఘవ రెడ్డి , ఐటీ వింగ్ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీ రమేష్ రెడ్డి , రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ శ్రీ రంజిత్ కుమార్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు జగనన్న అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జగన్ 2.0 సూపర్ యాప్ ద్వారా పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు ఒకే వేదికపై అనుసంధానమై పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## వసతి గృహ విద్యార్థినులకు.... మెటీరియల్ కిట్లు పంపిణీ..

.....పాల్గొన్న మంచూరు సూర్యనారాయణ రెడ్డి, కూటమి నేతల



**బద్వేల్ జూలై 19 సీమ వార్త. సాయంత్రం.** బద్వేలు పట్టణంలోని కోటవీధి సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న బెడ్‌షీట్, కార్పెట్, టర్కీ టవల్, నైట్ డ్రెస్ కిట్లను బద్వేలు టీడీపీ ఇన్‌చార్జి, ఉమ్మడి కడప డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కిట్‌ల పంపిణీ అనంతరం విద్యార్థులకు తాను తెచ్చిన నోట్‌బుక్స్ అందజేసి, వారితో కలిసి టిఫిన్ చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వసతి గృహ సిబ్బంది,కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచూరిని సన్మానించిన... ధర్మ శెట్టి రాయల్.



**బద్వేల్ జూలై 19 సీమ వార్త. సాయంత్రం.** బద్వేల్ నియోజకవర్గ నూతన ఇన్చార్జిగా నియమితులైన మంచూరి సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు బద్వేలు పట్టణ కమిటీ మీడియా కన్వీనర్ గాజుల పల్లె సంజీవరెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శులు మేడిపోయిన ఆంజనేయులు, ముఖం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తుడిమెళ్ళ వీరలక్ష్మి , ధర్మిశెట్టి శ్రీలక్ష్మి , పిట్ట వేణు యాదవ్ , ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంక సుబ్బరాయుడు,కార్యదర్శి సుంకర తిరుపతి గారు, ఏజెంట్లు కటారి బాలచంద్రుడు,కటారి చిన్న,పెద్దలపల్లిరామ్మూర్తి, బంక అనిల్, పాండురంగయ్య,అశోక్ కుమార్ రాజు,చంద్రశేఖర్ రాజు,కొణిదెల శేఖర్ రాయల్,గంగనపల్లి మురళీకృష్ణ,దర్శి వెంకటసుబ్బయ్య,108 శేఖర్,వీరి సతీమణి అందరూ పట్టణ కమిటీ తరపున హాజరై నూతన ఇంచార్జికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881